ఎంపీ వద్దిరాజును కలిసిన దిండిగాల, రంగనాథ్

'ప్రాణం తీసిన పైసలు' పుస్తకాన్ని వద్దిరాజు రవిచంద్రకు అందచేస్తున్న పుస్తక రచయిత రంగనాథ్, దిండిగాల రాజేందర్

ఇల్లెందు/ ఇల్లెందు రూరల్, డిసెంబర్ 15: రాజ్యసభ సభ్యులు, ము న్నూరు కాపు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్రను ఇల్లెందు సింగరేణి ఏరియా రిటైర్డ్ ఉద్యోగి టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనా థ్, జిల్లా గ్రంథాలయ సం స్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ అదివారం ఖమ్మంలో కలిశారు. రంగనాథ్ రాసిన 'ప్రాణం తీసిన పైసలు' పుస్తకాన్ని వారు వద్దిరాజుకు అందజేశారు. రచయిత రంగనాథ్‌ను ఎంపీ అభినందించారు. సమాజహితం కోసం సాహితి మాధ్యమం ద్వారా రంగనాథ్ మరెన్నో రచనలు చేయాలని ఆకాంక్షించారు. ఎంపీని కలిసిన వారిలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి ఆకుల గాంధీ, లింగాల రవికుమార్ తదితరులు ఉన్నారు.

కొవ్వూరు రైల్వే లైన్ మంజూరుపై హర్షం

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): కొవ్వూరు రైల్వే లైన్ మంజూరుపై భద్రాచలం-కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం స్టేడియం ఎదురుగా ఉన్న తమ కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ రైల్వే లైన్‌కు కేంద్రం రూ. 2155 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ రైల్వే లైన్ కోసం తమ కమిటీ 1984 నుంచి వివిధ రూపాల్లో పోరాటాలు సాగించిందని చెప్పారు. భవిష్యత్తులో కొత్తగూడేనికి రైల్వే జంక్షన్ వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే సత్తుపల్లి వరకు సింగరేణి బొగ్గు రవాణాకు ట్రాక్ వేసినట్లు చెప్పారు. కొవ్వూరు రైలు కోసం మరో ట్రాక్ వేస్తారని అన్నారు. కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, బాసిత్, పవన్‌కళ్యాణ్ పాల్గొన్నారు.

సింగరేణికి ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 15: పర్యావరణ హిత సుస్థిర మైనింగ్‌తోపాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. మన దేశంతోపాటు, దక్షిణాసియాలో సుస్థిర ఇందన, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ ప్రతి ఏటా ఎంపిక చేసి పురస్కారాలను ప్రదానం చేస్తుంటంది. ఈ ఏడాది, 'ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అడాప్షన్' కేటగిరిలో సింగరేణిని ఎంపిక చేసింది. ఈ నెల 20న విశాఖపట్నంలో పురస్కార ప్రధానోత్సవం ఉంటుంది. తమ సంస్థకు ఈ పురస్కారం రావడంపై సింగరేణి సీఎండీ బలరాం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

పాల్వంచ రూరల్, డిసెంబర్ 15: మండలంలోని కారెగట్టు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆదివారం సందర్శించారు. ధాన్యం నిల్వ వివరాలను కేంద్రం ఇన్‌చార్జ్ నుంచి తెలుసుకున్నారు.

నేడు 'ప్రజావాణి' రద్దు

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 15: గ్రూప్-2 పరీక్షల నిర్వహణలో అధికారులంతా నిమగ్నమైన కారణంగా సోమవారం కలెక్టరేట్‌లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలంతా దీనిని గమనించాలని, అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రావద్దని కోరారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం కమిటీ ఎన్నిక

పాల్వంచ రూరల్, డిసెంబర్ 15: ఫొటోగ్రాఫర్ల సంఘం మండల కమిటీని పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో ఆదివారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా జిలపెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా నామా నరేష్, కోశాధికారిగా షేక్ రఫీ ఎన్నికయ్యారు. జిల్లా వ్యస్థాపక అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ, అధ్యక్షుడు కీసరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ, కన్వీనర్ పంపన రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 15: స్థానిక ఉర్దూఘర్‌లో ఆదివారం రాష్ట్ర స్థాయి సూపర్ డాన్స్ 9 సిరీస్ పోటీలు జరిగాయి. వీటిని కొత్తగూడెం ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ డాన్స్ మాస్టర్ ప్రభురాజ్ నిర్వహించారు. విజేతలైన మనోజ్ఞ, తనుశ్రీ, సహస్రలకు బహుమతులను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అందించారు. డాన్స్ మాస్టర్లు రమేష్, వెంకట్, మౌనిక, మహబూబ్ ఆలీ, చెరల వీరభద్రం, కొచ్చర్ల జోసెఫ్, పుష్కల్, కమల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అంకమ్మ చెరువు వరద కాల్వలో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 13: మండలంలోని అంకమ్మ చెరువు వరద కాల్వలో నష్టపోయిన రైతులకు ఇంత వరకు పరిహారం ఇవ్వలేదని, వెంటనే పరిహారం ఇవ్వాలని గిరిజన రైతులు మడకం నాగేశ్వరరావు,పొట్టా రాజులు, బేతి సాంబశివరావులు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. కాల్వలు తవ్వకాల ముందు గ్రామసభలు ఏర్పాటు చేసి ఎకరానికి రూ.లక్ష 35వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.67,500 (50శాతం) మాత్రమే ఇస్తామని అంటున్నారని ఆరోపించారు. పరిహారం కోసం ఖమ్మం,కొత్తగూడెం, హైదరాబాద్ ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగి వేలాది రూపాయాలు ఖర్చు చేసి నష్టపోయామని వాపోతున్నారు. ఈ 50శాతం పరిహారం వద్దని మా భూములు మేము సాగు చేసుకునేందుకు కాల్వలు పూడ్చి వేస్తామని హెచ్చరించారు. గిరిజనుల అభివృద్ధి కోసం పని చేస్తున్నామనే ప్రభుత్వాలు, అధికారులు గిరిజనుల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాధాకృష్ణ (ఫైల్)

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 15: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన అదివారం చోటుచేసుకుంది. పట్టణం లోని 13వ వార్డుకు చెందిన పీ రాధాకృష్ణ (52) టేకులపల్లి కెవోసీలో కాంట్రాక్ట్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. పని నిమిత్తం కొత్తగూడెం వెళ్లి తిరిగి వస్తుండగా బొజ్జాయిగూడెం సమీపంలో కోతులను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి భార్య సునీత ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మాట్లాడుతున్న కుర్రి నాగేశ్వరరావు, ముత్తమ్మ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు టౌన్, డిసెంబర్ 15: రాబోయే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని సాంబాయిగూడెం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్ వరకు బీఆర్ఎస్ తరపున నిల్చున్న ప్రతీ అభ్యర్థిని గెలిపించి ప్రభుత్వానికి మన సత్తాను చూపాలన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. సమావేశంలో కుంట లక్ష్మణ్, నూకారపు రమేశ్, ఎడ్ల శ్రీను, ముద్దంగుల కృష్ణ, ఆవుల నర్సన్న, తురక రామకోటి, అన్నమునేని రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ముత్తమ్మకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

మణుగూరు టౌన్, డిసెంబర్ 15: మండలంలోని తిర్లాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ తాటి పూర్ణచందర్‌రావు తల్లి తాటి ముత్తమ్మ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపా సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, నూకారపు రమేశ్, అక్కి నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, ఉప్పుతల రామారావు, లేళ్ల కృష్ణ, దారావత్ రమా, బానోత్ రమేశ్ ఉన్నారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, డిసెంబర్ 15: స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

నిత్యావసర వస్తువులు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, డిసెంబర్ 15: మండలంలోని బేతంపూడి పంచాయతీ వెంకట్యాతండా గ్రామస్తులకు గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యావసర వస్తువులను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ బీ రఘు నాయక్, మండల కోఆర్డినేటర్ పోరండ్ల రమేశ్, నాయకులు ఈది గణేశ్, కుర్రా అనిల్, రేఖ శివాజి, కుంజ వీరభద్రం, కొల్లూరి సాయి, తరుణ్, వెంకన్న, సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌కు గురుబ్రహ్మ అవార్డు

ఎర్రుపాలెం, డిసెంబర్ 15 : మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ప్రొఫెసర్ పెదమళ్ల శ్రీనివాసరావుకు గురుబ్రహ్మ పురస్కారం లభించింది. కాకతీయ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావుకు సెయింట్ మదర్‌థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు అవార్డు అందించారు. పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్, డాక్టరేట్స్, ఉద్యోగులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

రోడ్డుపైకి మురుగునీరు.. పట్టించుకోని అధికారులు

తిప్పనపల్లిలో ఆధ్వాన్నంగా ఉన్న అంతర్గత రోడ్డు

చండ్రుగొండ, డిసెంబర్ 15: మండలంలోని తిప్పనపల్లి గ్రామంలోగల యూపీఎస్ పాఠశాలకు దగ్గర మురుగునీరు కొన్ని నెలలుగా వస్తుండడంతో ఆ వీధి అంతా దుర్గంధం, మురుగువాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలోని వాటర్‌ట్యాంకు నుంచి వచ్చే నీరు వస్తుండడంతో మురుగుకూపంగా మారి దోమలు, ఈగలకు నిలయంగా మారింది. వాసతో చిన్నారులు, మహిళలు , వృద్ధులు అనారోగ్యాల పాలవుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధిలోకి వచ్చే నీటిని రాకుండా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే సైడ్ డ్రైనేజి నిర్మించాలని కోరుతున్నారు.

రోడ్డుపై గుంత.. ఆదమరిస్తే అంతే..

దబ్బతోగు వద్ద కల్వర్టు పై ఏర్పడిన గుంత

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 13: మండలంలోని దబ్బతోగు-మల్లాయిగూడెం రహదారిలో దబ్బతోగు గ్రామ సమీపంలోని కల్వర్టు మధ్యలో ప్రమాదకరంగా గుంతపడింది. కల్వర్టుపై వేసిన స్లాబ్ రాడ్లు పైకి కనపడుతున్నాయి. అటుగా ప్రయాణించే వాహనదారులు ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదం జరిగేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆ గ్రామస్తులు కొందరు గుంతపై మట్టిపోశారు. ప్రమాదాలు జరుగక ముందే ఆర్ అండ్ బీ అధికారులు చర్యలు తీసుకుని వాహనదారుల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

వారాంతపు సంత.. ప్రజాజీవనానికి అడ్డంకి

సంతతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

బూర్గంపహాడ్, డిసెంబర్ 15: మండలంలోని సారపాకలో ప్రతి ఆదివారం నిర్వహించే సంత ఇటు వినియోగదారులు, అటు వాహనదారులకు అడ్డంకిగా మారింది. ప్రతి ఆదివారం ఐటీసీ పీఎస్‌పీడీ ఈస్ట్ గేట్ సమీపంలో వారికి కేటాయించిన స్థలంలో సంతను నిర్వహిస్తున్నారు. ఆ సంత నిర్వహణ జాతీయ రహదారి మీదకు వస్తుండటంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఐటీసీకి వచ్చిపోయే లారీలు, ఇతర వాహనాలతో రద్దీగా ఉండటంతో సంతకు వచ్చే వినియోగదారులకు ఇది ప్రమాదకరంగా మారింది. సంత వద్ద కొందరు షాపులను ఏర్పాటు చేసుకోవడంతో అక్కడికి వినియోగదారులు కొనుగోళ్లకు వస్తుండగా రోడ్డుపైకి ఆ జనం వచ్చి వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది. సంత నిర్వహణ కోసం చిరువ్యాపారుల వద్ద వసూళ్లు చేసే నిర్వాహకులను ఇదే విషయమై పలువురు అడగ్గా మాకేం సంబంధంలేదని పంచాయతీ అధికారులు చెప్పినట్లే చేస్తున్నామని చెప్పడం కొసమెరుపు. పంచాయతీ అధికారులు దృష్టి సారించి రోడ్డుపై సంత నిర్వహించకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మెచ్చా

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, డిసెంబర్ 15: మండలంలో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. తొలుత మండలంలోని అంకంపాలెంలో కాకా చెన్నారావు కుమార్తె అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్వారిగూడెంలో అబ్దుల్ జిన్నా మేనత్త ఖాదర్ అమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెచ్చా ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు శ్రీరాముల చక్రధర్‌రావు, యలమంచి చంద్రశేఖర్‌రావు, మొగిలి కృష్ణ, రెడ్డిమళ్ల నాగయ్య, సోడెం గంగరాజు, రాయల విజయ్, కార్తీక్, జశ్వంత్ తదితరులు ఉన్నారు.

లక్ష్మీనగరంలో వైద్య శిబిరం

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై గణేశ్

దుమ్ముగూడెం, డిసెంబర్ 15: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో శ్రీసురక్ష ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎస్సై గణేశ్ ప్రారంభించి మాట్లాడారు. శ్రీసురక్ష ఆసుపత్రి నిర్వాహకులు గిరిజనులకు వైద్యశిబిరాల ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. డాక్టర్ అక్కినేని లోకేశ్, సూరపనేని శ్రీక్రాంతి 250 మందికి వైద్యపరీక్షలు చేశామన్నారు. వైద్యులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు, ప్రజలకు జనరల్, గైనిక్, ఎమర్జెన్సీ విభాగాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం భద్రాచలంలో ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. శిబిరంలో ఆసుపత్రి మేనేజర్ కొప్పుల మురళి, ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఆర్థిక సాయం చేస్తున్న ఉద్యోగులు

మణుగూరు టౌన్, డిసెంబర్ 15: సింగరేణి మణుగూరు ఏరియా ఓసీ-2 ఏ లో పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్న పీవీ కాలనీకి చెందిన రుద్రాక్షల కృష్ణ మృతి చెందాడు. ఆపరేటర్ల ఆధ్వర్యంలో తోటి కార్మికులు సేకరించిన రూ.73,500ను ఏ రిలే షిఫ్టు ఇన్‌చార్జి ఎం నర్సింహారావు చేతుల మీదుగా కృష్ణ కుటుంబానికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అండర్ మేనేజర్ భార్గవ్, ఇంజినీర్ వెంకటరమణ, హెడ్ ఓవర్‌మెన్‌లు సుదీప్, రాజ్‌కుమార్, ఏ రిలే ఆపరేటర్లు పాల్గొన్నారు.

రగ్గులు, వార్మ్‌బ్యాగ్‌లు పంపిణీ

బూర్గంపహాడ్, డిసెంబర్ 15: మండలంలోని దేవయ్యగుంపు, రేగులగండి వలస ఆదివాసీ గ్రామాల్లో హైదరాబాద్‌కు చెందిన టీం సంభవ ఫౌండేషన్ సహకారంతో ఆదివారం 110 కుటుంబాలకు రగ్గులు, 10మంది చిన్నారులకు వార్మ్ బ్యాగులు అందజేశారు.ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి నెంబర్ ఉండాలి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

ఇల్లెందు, డిసెంబర్ 15: ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో ఇల్లు కలిగి నెంబర్ లేని ప్రతి ఇంటికి నెంబర్‌లు ఇస్తున్నామని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్‌తో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు మున్సిపాలిటి పాలక మండలి నిర్ణయంలో భాగంగా ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ఇల్లు ఉండి నెంబర్‌లేని ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ కేటాయించడం కోసం వార్డుల వారీగా స్పెషల్ కౌంటర్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తొలుత ఈ నెల 17వ తేదీన 12,13వార్డుల్లో ఇంటి నెంబర్లు ఇచ్చేందుకు ఆర్ అండ్ ఆర్ కాలనీ ట్యాంకు కింద ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పర్ణశాల, డిసెంబర్ 15: దుమ్ముగూడెం మండలంలోని చినబండిరేవు గ్రామంతో పాటు పలు కాలనీల్లో రూ.86లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 18 సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్, పోలీస్ సిబ్బంది, లంక అబ్బులు, శివాజీ, సాంబశివరావు, పిలక వెంకటరెడ్డి, కోడిచంటి, బీమరాజు, పాయం వెంకటేశ్, నరేంద్ర, శివ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి ఆలయంలో కృత్తికా దీపోత్సవం

స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 15: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో కృత్తికా దీపోత్సవాన్ని ఆదివారం ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులకు పవిత్ర గోదావరి నుంచి తీసుకువచ్చిన జలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కృత్తికా దీపోత్సవం సందర్భంగా సాయంత్రం రామాలయం పోలీసుశాఖ ఆధ్వర్యంలో చొక్కాసుర దహనం నిర్వహించారు. అగ్నిప్రతిష్ట, దీపోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ, పోలీసు అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

దీపాలు వెలిగిస్తున్న మహిళలు

కోటి గోటి తలంబ్రాల వరిధాన్యానికి పూజలు

కోటి గోటి తలంబ్రాలకు పూజలు చేయించిన భక్తులు

భూపాల్‌పల్లి జిల్లా చేన్పూర్ గ్రామానికి చెందిన రామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం భక్తులు భద్రాచలం చేరుకుని శ్రీసీతారాముల కల్యాణానికి సమర్పించే కోటి గోటి తలంబ్రాల వరిధాన్యానికి పూజలు చేయించారు. అనంతరం వీటిని రాష్ట్రవ్యాప్తంగా భక్తులకు పంపిణీ చేస్తామని రామదాసు భక్తమండలి నిర్వాహకులు, భక్తులు తెలిపారు.

అన్నదానానికి వితరణ

విరాళం అందజేస్తున్న రామకృష్ణ కుటుంబ సభ్యులు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదానానికి ఏపీలోని ఏలూరుకు చెందిన ఎలమర్తి రామకృష్ణ రూ.1.20లక్షలు ఆదివారం ఆలయ అధికారులకు అందజేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తడికలపూడిలో సెమీ క్రిస్మస్

కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు, సంఘపెద్దలు

టేకులపల్లి, డిసెంబర్ 15: ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం, ఆత్మీయ సహవాసం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండలంలోని తడికలపుడి గ్రామంలో ఆదివారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అపోస్తలిక్ బిషప్ డాక్టర్ యోహాను సెమీ క్రిస్మస్ వేడుకల గురించి మాట్లాడుతూ క్రీస్తు పుట్టుకను క్రీస్తు జీవితం గురించి వివరించారు. కార్యక్రమంలో ముప్పారపు పాల్ దినకరన్, పాస్టర్స్ మార్క్, జాన్ ఆనంద రావు, జాన్ విక్టర్ ప్రేమయ్య, ప్రవీణ్ రాజ్, బల్లెం జాన్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య మహాసభ బాధ్యులు

జూలూరుపాడు, డిసెంబర్ 15: ప్రత్యేక రాష్ట్ర ఆవతరణకు పోరాడిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జూలూరుపాడులోని ఆయన విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ బాధ్యులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. పెండ్యాల విజయభాస్కర్, కొదుమూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

అశ్వారావుపేట టౌన్..

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 15: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆదివారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత శ్రీరాములు విగ్రహాలకు, చిత్రపటాకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం ప్రణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఇటువంటి మహనీయుల నాయకుల పోరాట పటిమతో నేటి యువత ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో జల్లిపల్లి గుప్త, శీమకుర్తి వెంకటేశ్వరావు, శీమకుర్తి సుబ్బారావు, కొణిజర్ల ఉపామహేశ్వరావు, కోరుకొండ మోహన్‌రావు, భోగవల్లి రాంబాబు, సత్యవరపు బాలగంగాధర్ పాల్గొన్నారు.